ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -109 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 2 ఫిబ్రవరి 2025



# మధ్యతరగతికి వరాలు



## 50,65,345కోట్ల బడ్జెట్

### 2025-26 బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

### రూ.12 లక్షల వరకు నో ట్యాక్స్.. ఆదాయపు పన్నులో సవరణలు



## పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం..

- రైతులు, మహిళలు, పేద వర్గాలకు ప్రాధాన్యం
- 17కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూర్చే యోచన
- ఇన్ఫ్రా, మధ్యతరగతి వికాసమే లక్ష్యంగా అయిదేండ్ల ప్రణాళిక
- పప్పు ధాన్యాల కోసం ఆరేండ్ల ప్రణాళిక..
- కొత్తగా ప్రధాని ధన్ ధాన్య యోజన పథకం ప్రారంభం
- ఎస్సీ, ఎస్టీ మహిళల కోసం ప్రత్యేక పథకం
- దేశంలో కొత్తగా మూడు యూరియా ప్లాంట్లు..
- ఇండస్ట్రీసు రుణ పరిమితి పెంపు
- అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే కేర్ కేన్సర్ సెంటర్లు
- విపక్షాల నిరసనలు, ఆందోళన మధ్య కొనసాగిన ప్రసంగం

'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్..' అంటూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు కనబరిచిందని మంత్రి పేర్కొన్నారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తూ, త్వరిత, సమ్మిళిత అభివృద్ధి పెట్టుబడుల సాధన లక్ష్యంగా బడ్జెట్ ను రూపొందించామని నిర్మలా సీతారామన్ తెలిపారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే మాకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని వెల్లడించారు. దేశంలో వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టిసారించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితిని 3 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయంతో 7.7 కోట్ల రైతులకు ప్రయోజనం కలగనుందని చెప్పారు. పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ప్రవేశ పెడుతున్నట్లు పేర్కొన్నారు. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'ను దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు.



## ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఏబీ వెంకటేశ్వరరావు



గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్

కూటమి ప్రభుత్వం వచ్చాక సస్పెన్షన్ ఎత్తివేత

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న ఏబీవీ

2లో

## గోదావరి-బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు

అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి



రాయచోటి, ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-

'కేంద్ర ప్రభుత్వ సహకారంతో గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు పూర్తిచేసి రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందిస్తాం. రాయలసీమలో వాణిజ్య పంటలకు ప్రోత్సాహకాలు అందిస్తాము. మిగతాది 2లో...

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు

ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్



అమరావతిఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-

వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. మిగతాది 2లో...



## ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

బీజాపూర్ జిల్లాలో ఎన్ కౌంటర్

ఎనిమిది మంది మావోలు హతం

కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

2లో

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్

కేంద్ర బడ్జెట్‌పై రాహుల్ గాంధీ ఎద్దేవా

దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా బడ్జెట్

ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2025పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు మిగతాది 2లో...

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

మొత్తంగా గుండుసున్నా చుట్టిన కేంద్రం

ట్రిపుల్ ఆర్, మెట్రో విస్తరణ, మూసీలకు దక్కని నిధులు

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్‌లో పెద్దపీట

పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీస్తామన్న సిఎం రేవంత్



హైదరాబాదఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మధ్యతరగతికి వరాలు..



## బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు
మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు

రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

## బడ్జెట్ కేటాయింపులు ఇలా..

రక్షణ రంగం - రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి - రూ. 2,66,817 కోట్లు
హెూం శాఖ - రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు
- రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం - రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం - రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం - రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం - రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు
- రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం
- రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం
- రూ. 55,679 కోట్లు

**న్యూఢిల్లీఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యతరగతి, వేతన జీవులకు శుభవార్త చెప్పారు. కొత్త పన్నవిధానంలో రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం ఉండదని ప్రకటించారు. దీంతోపాటు ఆ విధానంలో శ్లాబ్‌లను కూడా మార్చారు. దీనికి మరో రూ.75 వేలు స్టాండర్డ్ డిడక్షన్ కలిపితే రూ.12,75,000 వరకు పన్ను ఉండదు. కొత్త పన్ను విధానంలో మార్చిన శ్లాబ్‌లు.. ఈ విధంగా ఉన్నారు. రూ.0-4 లక్షలు - సున్నా, రూ.4-8 లక్షలు - 5 శాతం, రూ.8-12 లక్షలు - 10శాతం, రూ.12-16 లక్షలు - 15శాతం, రూ.16-20 లక్షలు - 20శాతం, రూ.20-24 లక్షలు - 25శాతం, రూ..24 లక్షల పైన 30 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పన్ను ప్రకటనతో ప్రస్తుతం రూ.12 లక్షల ఆదాయం వరకు ఉన్నవారికి అత్యధికంగా రూ.80,000 వరకు మిగిలే అవకాశం ఉంది. గతంలో కొత్త పన్ను విధానం ప్రకారం రూ.15 లక్షల ఆదాయం దాటితే వారు ఏకంగా 30శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. కానీ, ఇప్పుడు రూ.16-20 లక్షలు, రూ.20-24 లక్షలు, రూ.24 లక్షలు ఆ పైన కొత్త శ్లాబ్‌లను తీసుకొచ్చారు. దీంతో రూ.24 లక్షల ఆదాయం దాటితేనే 30శాతం పన్ను పడుతుంది. దీంతో గతంలో రూ.15-24 లక్షల మధ్య బ్రాకెట్లో ఉన్నవారికి లబ్ది చేకూరనుంది. ఈ ప్రకటనతో 'మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది.' అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం, పొదుపు, పెట్టుబడిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఉదాహరణకు, రూ. 12 లక్షల ఆదాయం ఉన్న వ్యక్తికి రూ. 80,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది, ఇది ప్రస్తుత పన్ను నిర్మాణం ప్రకారం చెల్లించాల్సిన పన్నులో 100? తగ్గింపు ఉంటుంది. అదేవిధంగా రూ. 18 లక్షలు సంపాదించే వ్యక్తికి రూ. 70,000 తగ్గింపు లభిస్తుంది. అయితే రూ. 25 లక్షల ఆదాయం ఉన్న పన్ను చెల్లింపుదారుకు రూ. 1,10,000 పన్ను ప్రయోజనం లభిస్తుంది. పన్ను చెల్లింపుదారులకు స్పష్టమైన ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వానికి నష్టం కలిగిస్తాయి. మార్పుల ఫలితంగా ప్రత్యక్ష పన్నులలో (ఆదాయ పన్ను) రూ. 1 లక్ష కోట్ల నష్టం వాటిల్లుతుందని భావిస్తున్నారు. అదనంగా, కస్టమ్స్ సుంకాలు సహా పరోక్ష పన్నులు దాదాపు రూ. 2,600 కోట్ల నష్టం వాటిల్లుతుంది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో ఈ కొత్త పన్ను ప్రతిపాదనలను అమలు చేయడానికి ప్రభుత్వం ఈ మొత్తాన్ని ఆదాయాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉంది. పాత పన్ను విధానాన్ని మాత్రం ఆర్థిక మంత్రి ఈసారి కదిలించలేదు. దీని ప్రకారం రూ.2.5 లక్షల వరకు పన్ను లేదు. అక్కడినుంచి రూ.5 లక్షల వరకు 5 శాతం, రూ.5,00,001 నుంచి రూ.10 లక్షల వరకు 20 శాతం, ఆ తర్వాత నుంచి 30 శాతం పన్ను విధిస్తారు. ప్రజల చేతిలో నగదును పెంచేందుకు, కొత్త పన్ను విధానాన్ని ఆకర్షణీయంగా మార్చేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా పన్ను శ్లాబులను మార్చడంతో ఉన్నత ఆదాయ వర్గాలను కూడా సంతృప్తి పర్చారు. మధ్యతరగతి వర్గాలు మిగులు ఆదాయాలను సేవింగ్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌మార్కెట్లకు, రియల్ ఎస్టేట్ రంగానికి బూస్ట్ ఇవ్వొచ్చు. చాలాకాలంగా ఎదురుచూస్తున్న వేతన జీవికి ఇది తీపికబురు. ఈ సందర్భంగా ఆదాయ పన్ను విధానంలో సంస్కరణలకు కేంద్రం కీలక ముందడుగు వేసింది. వచ్చే వారం ఆదాయ పన్నుపై బిల్లును తీసుకురానున్నట్లు నిర్మలమ్మ తెలిపారు. 'ముందు విశ్వాసం-తర్వాతే పరిశీలన' అనే విధానాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వచ్చే వారం కొత్త ఆదాయ పన్ను బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బిల్లు ఆదాయ పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది. ప్రస్తుత ఆదాయ పన్ను నిబంధనల్లో సగానికి తగ్గిస్తాం. టీడీఎస్, టీసీఎస్‌ను కూడా క్రమబద్ధీకరిస్తాం' అని ఆర్థిక మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా వృద్ధులకు నిర్మలమ్మ ఉపశమనం కల్పించారు. 'సీనియర్ సిటిజన్స్‌కు వడ్డీపై వచ్చే ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.50వేల నుంచి రూ.లక్షకు పెంచుతున్నాం. ఇక, అద్దెలపై వచ్చే ఆదాయంపై టీడీఎస్‌ను రూ.2.4లక్షల నుంచి రూ.6లక్షలకు పెంచుతున్నాం' అని ఆర్థిక మంత్రి వివరించారు. ఇక, ఐటీ రిటర్నుల సమర్పణకు గడువును పెంచారు. ఏదైనా మదింపు సంవత్సరానికి అప్‌డేటెడ్ రిటర్నులు సమర్పించేందుకు ప్రస్తుతం ఉన్న రెండేళ్ల కాలపరిమితిని నాలుగేళ్లకు పెంచుతున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఉన్నత విద్య కోసం తీసుకునే రుణాలకు టీసీఎస్‌ను మినహాయిస్తున్నట్లు వెల్లడించారు. ఇన్‌కమ్ ట్యాక్స్‌లో ఉన్న అనవసర సెక్షన్లు తొలగిస్తామని స్పష్టం చేశారు. బిఎన్ఎస్ స్ఫూర్తితో కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు తీసుకొస్తామని, లిటిగేషన్లు తగ్గించేలా ఇన్‌కమ్ ట్యాక్స్ విధానం ఉంటుందని వివరించారు. మిడిల్ క్లాస్ ప్రజలను దృష్టిలో పెట్టుకొని వ్యక్తిగత పన్ను విధానం తీసుకొస్తామని ప్రకటించారు. టిడిఎస్ పై మరింత క్లారిటీ ఇస్తామని, సీనియర్ సిటిజన్స్‌కు టిడిఎస్ మినహాయింపులు ఉంటాయని అన్నారు. స్వయం సహాయక గ్రూపులకు గ్రామీణ్ క్రెడిట్ కార్డులు ఇవ్వడంతో పాటు 6 లైఫ్ సేవింగ్ మెడిసిన్స్‌పై పన్నుల తగ్గిస్తామన్నారు. ఇవి బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాల కోసం క్లీన్‌టెక్ మిషన్ ఏర్పాటు చేస్తామని, మరో 120 రూట్లలో ఉడాన్ పథకం అమలు చేయడంతో పాటు పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి 22 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి చేస్తామన్నారు. ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం ఎఫ్ డిఐలకు అనుమతి ఉంటుందని, ప్రీమియం మొత్తాన్ని దేశంలోనే పెట్టుబడి పెట్టే విదేశీ సంస్థలకు అనుమతి ఇస్తామని నిర్మలా చెప్పారు.

### ధరలు తగ్గేవి:

క్యాన్సర్, అరుదైన వ్యాధుల మందులు
ప్రాణాలను రక్షించే మందులు
ఫ్రోజెన్ చేపలు
ఎలక్ట్రిక్ వాహనాలు
చేపల పేస్ట్
తోలు వస్తువులు
క్యారియర్-గ్రేడ్ ఈథర్నెట్ స్విచ్‌లు
12 కీలకమైన ఖనిజాలు
ఓపెన్ సెల్
భారతదేశంలో తయారైన దుస్తులు
మొబైల్ ఫోన్లు
వైద్య పరికరాలు
ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు

### ధరలు పెరిగేవి..

ఫ్లాట్ ప్యానెల్ డిస్ ప్లే
సిగరెట్లుజి

# గోదావరి-బనకచర్లతో సీమలో ప్రతి ఎకరాకు నీళ్లు

**(మొదటి పేజి తరువాయి)** 2019లో అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020 నాటికే హంద్రినీవా నీరు ఈ ప్రాంతానికి అందించేవాణ్ణి. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్కపైసా ఖర్చు పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చేసింది. తంబళ్లపల్లి నుంచి శ్రీనివాసపురానికి ఒక కెనాల్ వస్తుంది. వీలైనంత తొందరలో టెండర్లు పిలిచి ప్రాజెక్టు పూర్తి చేస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్రబాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు.

2047 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఐదేళ్ల విధ్వంస పాలనతో రాష్ట్రం సర్వనాశనమైందని, నాటి పాలకులు రాష్ట్రాన్ని పందికొక్కుల్లా దోచుకుని తిన్నారని, రూ. 10 లక్షల కోట్ల అప్పు నెత్తిన పెట్టిపోయారని అన్నారు. వ్యవస్థలను గాడిలో పెడుతూ... కేవలం 7 నెలల్లో రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామని, రూ.22,252 కోట్ల గత ప్రభుత్వ బకాయిలు చెల్లించామని ముఖ్యమంత్రి చెప్పారు. 'నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఏపీని వర్క్ ఫ్రమ్ హెూమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హెూమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది. భవిష్యత్ లో గ్రామాల్లో , చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.' అని ముఖ్యమంత్రి అన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**(మొదటి పేజి తరువాయి)**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బ్జడెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు నిధులు ఆశించగా నిరాశే మిగిలిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం అన్నారు. గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు. రీజినల్ రింగ్‌రోడ్డుకు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది.

# ఇది ప్రగతి-శీల, ప్రజా బడ్జెట్

## చంద్రబాబు కితాబు

కేంద్ర వార్షిక బడ్జెట్ 2025-26పై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ప్రజలకు ఉపయోగకరమైన, ప్రగతిశీల బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ విజన్ ను ప్రతిబింబించేలా ఈ బడ్జెట్ ఉందని అభిప్రాయపడ్డారు. మహిళా సంక్షేమం, పేదలు, యువత, రైతులకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారని, అంతేకాకుండా వచ్చే ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కేటాయింపులు చేసినట్టు అర్థమవుతోందని చంద్రబాబు వివరించారు. "దేశ సంక్షేమం దిశగా ఈ బడ్జెట్ ద్వారా కీలక ముందడుగు వేశారు. ఈ బడ్జెట్ మన దేశానికి సుసంపన్నమైన భవిష్యత్ ను అందించేలా సమగ్రమైన, కచ్చితమైన బ్లూప్రింట్‌గా నిలుస్తుంది. దాంతోపాటే... ఈ బడ్జెట్ ద్వారా మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అనదగ్గ మధ్య తరగతి ప్రజలకు పన్ను ఊరట కల్పించారు. ఈ బడ్జెట్‌ను నేను స్వాగతిస్తున్నాను" అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

### కేంద్ర బడ్జెట్ లో ఏపీకి కేటాయింపులు ..!



పోలవరం ప్రాజెక్టుకు - రూ. 5,936 కోట్లు
పోలవరం ప్రాజెక్ట్ కు
బ్యాలెన్స్ గ్రాంట్ - రూ. 12,157 కోట్లు
విశాఖ స్టీల్ ప్లాంట్ కు - రూ. 3,295 కోట్లు
విశాఖ పోర్ట్ కు - రూ.730 కోట్లు
రాష్ట్రంలో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ. 240 కోట్లు
జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ కు - రూ. 186 కోట్లు
లెర్నింగ్ ట్రాన్స్ ఫర్మేషన్ ఆపరేషన్ కు - రూ. 375 కోట్లు
ఆరోగ్య వ్యవస్థల బలోపేతానికి - రూ. 162 కోట్లు
ఏపీ ఇరిగేషన్, లైవ్లీహుడ్ ఇంప్రూవ్ మెంట్
ప్రాజెక్ట్ రెండో దశకు - రూ.242.50 కోట్లు.

# వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్

**(మొదటి పేజి తరువాయి)**

రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ÷-లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

# ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ గా ఏబీ వెంకటేశ్వరరావు

**(మొదటి పేజి తరువాయి)**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఏబీ వెంకటేశ్వరరావు నియమిస్తూ కూటమి ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఏబీ వెంకటేశ్వరరావు గతంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన సంగతి తెలిసిందే. అయితే, వైసీపీ ప్రభుత్వం ఆయనపై అవినీతి ఆరోపణలు మోపి రెండు పర్యాయాలు సస్పెండ్ చేసింది. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుంది. ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయడమే కాకుండా, సస్పెన్షన్ కాలాన్ని కూడా ఇన్ సర్వీస్ కింద పరిగణిస్తామని, సస్పెన్షన్ కాలానికి వేతనం, ఇతర అలవెన్సులు కూడా చెల్లిస్తామని కొన్నిరోజుల కిందటే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా, ఆయనకు పోస్టింగ్ కూడా ఇచ్చింది. ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పదవిలో ఏబీ వెంకటేశ్వరరావు రెండేళ్ల పాటు కొనసాగుతారు.

# బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా బడ్జెట్

**(మొదటి పేజి తరువాయి)**

. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా ఈ బడ్జెట్ "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది" అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ దివాళా కోరు ఆలోచనలకు అద్దం పట్టేలా ఈ బడ్జెట్ ఉందంటూ ట్వీట్ చేశారు. "బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొంది. ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ, ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తోంది" అని రాహుల్ గాంధీ విమర్శించారు. మరోవైపు ప్రధాని మోదీ బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. దీన్ని దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా పేర్కొన్నారు.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-

కొంతకాలంగా మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కాల్పుల మోతతో అటవీప్రాంతం హెూరెత్తింది. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు ప్రకటించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో గాలింపు చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 2 ఫిబ్రవరి 2025

# నీళ్ల ట్యాంక్ ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఫిబ్రవరి 01:నంద్యాల పట్టణంలోని ఒకటో వార్డు నందు అసంపూర్తిగా ఉన్న నీళ్ల ట్యాంకిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. గత టిడిపి ప్రభుత్వ హయాంలో వాటర్ ట్యాంకి నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించడం జరిగిందని 80% పూర్తయిన పనులను గత వైసిపి ప్రభుత్వ హయాంలో 20% పనులను పూర్తి చేయకుండా వాటర్ ట్యాంక్ ని నిరుపయోగంగా ఉంచారని మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైసీపీ అభివృద్ధి పనులను విస్మరించి ప్రచార ఆర్భాటాన్ని మాత్రమే నిర్వహించిందని తెలిపారు వైసీపీ ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ ఫుల్ పనులు నిల్ అనే చందంగా ఐదేళ్లు గడిపారన్నారు. గత 2024 ఎలక్షన్ టైంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటర్ ట్యాంక్ ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని అందులో భాగంగానే శనివారం నాడు వాటర్ ట్యాంక్ ని పరిశీలించడం జరిగిందని త్వరలోనే వీటికి నిధులు కేటాయించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చాపిరేవుల గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రదేశాన్ని పరిశీలించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 01: నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ .. అనంతరం ప్రమాదంలో గాయపడి నంద్యాల జిల్లా ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు మరియు చాప్తరేవుల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఫిబ్రవరి 01: నంద్యాల పట్టణంలోని ఒకటో వార్డు నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార



వేదిక "ప్రజా దర్బార్ " అన్నారు. పలు రకాల సమస్యలతో వచ్చిన వారి నుండి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ నిరంజన్ రెడ్డి, కౌన్సిలర్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## అలీ ఫ్యాషన్స్ రెడీమేడ్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఫిబ్రవరి 01: నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ నందు అలీ ఫ్యాషన్స్ రెడీమేడ్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని తన చేతులా మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ అలీ ఫ్యాషన్స్ నిర్వాహకులు ఆన్సర్



%ఁ% మన్సూర్ ని అభినందించి వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి సాధిస్తూ వ్యాపారంలో నీలాదొక్కుకుని 10 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, గుల్లి, లోహిత్, ఆన్సర్ , మన్సూర్, ఆరిఫ్, హాజి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల కుబ్రా షాది ఖానా పునరనిర్మాణం కొరకు సహకరించిన ఫిరోజ్ ను సన్మానించిన కుబ్రా షాధిఖానా కమిటీ సభ్యులు

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ నందు గల కుబ్రా షాధిఖానా పునర్నిర్మాణం కొరకు రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీల సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ దాదాపు కోటి రూపాయల నిధులను షాది ఖానా పునర్నిర్మాణానికి కేటాయించి తన చేతిలో మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో కుబ్రా షాధిఖానా పునర్నిర్మాణం కొరకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా చేయడంలో కీలకపాత్ర పోషించిన ఫిరోజ్ కు కుబ్రా షాధిఖానా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నూనెపల్లె ముస్లిం సోదరుల కోసం 2002లో అప్పటి ఎమ్మెల్యే ఎన్ ఎండి ఫరూక్ స్థల సేకరణ చేసి నిధులు కేటాయించి కుబ్రా షాది ఖానా నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. గత



పాలకులు కనీస మరామ్మత్తులు కూడ చెయ్యకుండా తమ పార్టీ అనుచరుల చేత కుబ్రా షాదీఖానాభివృద్ధికి సహకరించలేదన్నారు. 2019లో అప్పటి రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ షాదీఖానా అభివృద్ధి కొరకు 25లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తే గత వైసీపీ ఎమ్మెల్యే ఆ నిధులను దారిమళ్లించి ఎటువంటి అభివృద్ధి చెయ్యలేదన్నారు. ఇప్పుడు రాష్ట్రం నుండి నంద్యాలకు నిధులు తెప్పించి అభివృద్ధి పనులు మొదలు పెడుతుంటే ప్రతిపక్ష



నాయకుల ప్రోత్బలంతో కొంతమంది నిందలు వేస్తూ పనులు ఆపాలని చూస్తున్నారని ఎన్ ఎండి ఫిరోజ్ తెలిపారు.ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని నిందలు వేసిన ఎన్ని ఆటంకాలు సృష్టించిన కుబ్రా షాది ఖానా పునర్నిర్మాణం పూర్తి చేసి పేద ముస్లిం సోదరుల శు భకార్యాలకు అందించి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుబ్రా షాధిఖానా కమిటీ అధ్యక్షులు హాఫిజ్ అంజాద్ భాషా సిద్దికి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మదరస బాలికలు మంచి వాతావరణంలో చదువుకునేందుకు వీలు కల్పిస్తాం -ఎన్ ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: నంద్యాల పట్టణంలోని 04వ వార్డ్ పాన్ పట్టి నందు గల ఆయేషా లిల్ బనాత్ మదరస ప్రాంతాన్ని సందర్శించిన ఫిరోజ్ గత కొన్నేళ్లుగా ఈ మదరాస ద్వార వందలాదిమంది పేద ముస్లిం బాలికలు ఇస్లామిక్ విద్యతోపాటు ఖురాన్ మరియు ఆధునిక విద్యను అభ్యసిస్తున్నారు.ఈ సంస్థ ద్వార ఎంతోమంది పేద మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇచ్చి వారు జీవితంలో నిలదొక్కుకునేందుకు ఆసరా కల్పించడం జరిగింది.తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ దృష్టికి ఈ సంస్థకు వెళ్లే దారి సరిగ్గా లేకపోవడం, దారిలో వ్యర్థాలు మరియు కొన్ని ఇబ్బందులున్నాయని తెలియడంతో ఫిరోజ్ నేరుగా



ఆ ప్రదేశాన్ని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తానని మదరస నిర్వాహకులకు మరియు విద్యార్థులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా బాలికల మదరస విద్యార్థులకు అండగా ఉంటూ వారికున్న ఇబ్బందులను తొలగించి ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేందుకు వీలు




కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ 04వ వార్డు ఇంచార్జ్ మజీద్, బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా ,టిడిపి నాయకులు కార్యకర్తలు, మదరస నిర్వాహకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడలకు నంద్యాల జిల్లా క్రీడాకారులు.!

-ఈనెల 2 వ తేదీ గుంటూరులో రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు.

-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం- డాక్టర్ రవి కృష్ణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: ఫిబ్రవరి రెండవ తేదీన గుంటూరు జిల్లా మంగళగిరి స్పెషల్ పోలీస్ బెటాలియన్ మైదానంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ అథ్లెటిక్ మీట్ దివ్యాంగుల క్రీడా పోటీలలో నంద్యాల జిల్లా తరపున పాల్గొనే క్రీడాకారులను శని వారం నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రవి కృష్ణ ,ఎం.పి.వి.రమణయ్య నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ప్రకటించారు.జనవరి 25 వ తేదీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో జరిగిన నంద్యాల జిల్లా స్థాయి దివ్యాంగ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారి నుండి వీరిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శారీరక



దివ్యాంగులలో హనీఫ్ ఖాన్, భరత్ ,దుర్గారావు, అంధుల విభాగం లో శ్రీకాంత్, సోమేశ్వర్ రెడ్డి,విశ్వనాథ్, మహేష్ లు 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్ల పరుగు పందాలలో,లాంగ్ జంప్,షాట్ పుట్,జావలిన్ విభాగాలలో పాల్గొంటారని తెలిపారు. వీరికి ఎంట్రీ ఫీజు, క్రీడా దుస్తులు,రవాణా సౌకర్యం జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఎంపికైన దివ్యాంగ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించి విజేతలుగా నిలవాలని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని డాక్టర్ రవి కృష్ణ, రమణయ్య, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, కోశాధికారి ఆలా మధు,కార్యవర్గ సభ్యులు వీర భరతుడు,కళారాధన కార్యవర్గ సభ్యుడు శివరామిరెడ్డి, ఎంపికైన క్రీడాకారులు పాల్గొన్నారు.

# నెహ్రూ నగర్ లో శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఫిబ్రవరి 01: నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు మండలం నెహ్రూ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శివాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, పి పి చిన్న నాగిరెడ్డి, పి పి రాజశేఖర్ రెడ్డి, పి పి మధుసూదన్ రెడ్డి, పాల్గొన్నారు ముందుగా గ్రామ నాయకులు భాజా భజంత్రీలు తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ గోస్పాడు మండలంలోని నెహ్రూ నగర్ లో గ్రామంలో ప్రజలంతా కలిసి శివాలయం ఏర్పాటు చేయడం ఎంతో శు



భసూచకమని రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని అలాగే రైతులకు మంచి పంటలు గిట్టుబాటు ధర రావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అన్నారు ఈ



కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు,సర్పంచ్ శివరామిరెడ్డి, కృష్ణారెడ్డి, పెసల కొండారెడ్డి, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కంగ్రాట్స్ పల్లవి... ఏపీ వెయిట్ లిఫ్టర్ కు చంద్రబాబు అభినందనలు

**ఉత్తరాఖండ్ లో 38వ జాతీయ క్రీడలు**
**సత్తా చాటుతున్న ఏపీ వెయిట్ లిఫ్టర్లు**
**నిన్న పురుషుల 67 కిలోల కేటగిరీలో నీలం రాజుకు స్వర్ణం**
**మహిళల 71 కిలోల విభాగంలో పల్లవికి గోల్డ్ మెడల్**

ఉత్తరాఖండ్ లో జరుగుతున్న 38వ జాతీయ క్రీడల్లో ఏపీ వెయిట్ లిఫ్టర్లు సత్తా చాటుతున్నారు. నిన్న పురుషుల విభాగం 67 కిలోల కేటగిరీలో రాష్ట్రానికి చెందిన కె. నీలం రాజు స్వర్ణ పతకం సాధించగా... నేడు మహిళల విభాగంలో విజయనగరం జిల్లాకు చెందిన ఎస్. పల్లవి గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. కంగ్రాచ్యులేషన్స్ పల్లవి... అని అభినందనలు తెలిపారు. విజయనగరం నుంచి వచ్చిన మన రాష్ట్ర పుత్రిక... 71 కిలోల విభాగంలో స్వర్ణం గెలిచింది అని వెల్లడించారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.









# 1వ వార్డు లోఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: నంద్యాల పట్టణంలోని1 వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ మరియు ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున లు లబ్ధి దారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 1 వ వార్డు కౌన్సిలర్ నాగార్జున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హరిజనవాడ లోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు. 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే




దక్కిందని అన్నారు. అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని,ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని, టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం చరిత్రలో ఫోటోలు ప్రభుత్వానికి ఇలాంటి పనులు చేయడం సాధ్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1 ఫిబ్రవరి 2025 వ తేదీన నంద్యాల హరిజనవాడలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్లు అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు, టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్బరాయుని హుండీ లెక్కింపు... 20.77 లక్షల ఆదాయం..!

### -ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం /కొత్తూరు. ఫిబ్రవరి 01:** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శనివారం నిర్వహించిన ముడుపులు, కానుకల హుండీ లెక్కింపు వల్ల 20 లక్షల 77 వేల 133 రూపాయలు నగదు, 945 గ్రాముల వెండి ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ఈ లెక్కింపు నంద్యాల మూల సాగరం సామూహ దేవస్థానముల కార్య నిర్వహణ అధికారి వి.గోపి పర్యవేక్షణలో నిర్వహించబడినది. అక్టోబర్ 29, 2024 నుండి నేటి వరకు ఈ ఆదాయము వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, భీరం శివరామిరెడ్డి, వీరయ్య స్వామి, బాణా శ్రీనివాసరెడ్డి, పురుషోత్తం రెడ్డి, పాణ్యం ఏఎస్ఐ రఫీ, పీసీ సూర్య కుమార్, శ్రీరామ సేవా సమితి అధ్యక్షురాలు సుహాసిని సభ్యులు, శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ సభ్యులు శివమ్మ సీతారామరెడ్డి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులారా అందరూ ఫీజుపోరు ఏకంకండి.!

### -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:ఈ నెల 5 వ తేదీన జరగబోయే వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" కార్యక్రమం సందర్భంగా నంద్యాల లోని పట్టణంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్సీపీ "ఫీజుపోరు" పోస్టర్ ను నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇషా క్ బాషా, మున్సిపల్ చైర్మన్ మబున్నిసా, ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులకు హామీలు ఇచ్చారో వాటిని నెరవేర్చాలని కలెక్టరేట్ లో వినతి పత్రాన్ని వస్తున్నామని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలియజేశారు.

## బీమా రంగంలో 100% ఎఫ్డిఐ నష్టదాయకం.!

### -సమ్మెకైనా మేము వెనకాడం.-ఎల్ఐసి ఉద్యోగుల సంఘం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన మేరకు, బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి పరిమితిని 74% నుండి 100% కు పెంచడం బీమారంగానికి, పాలసీదారులకు మేలు చేయదు. 100% ఎఫ్డిఐ అంటే అర్థం – స్వదేశీ భాగస్వామి కంపెనీ లేకుండానే – ఒక విదేశీ ఇన్సూరెన్స్ కంపెనీ భారత దేశంలో నేరుగా ఏర్పాటు కావడం. ఇదే జరిగితే భారతదేశంలో 1956 కు ముందు పాలసీదారులను ముంచేసిన మోసాలు పునరావృతమవుతాయి. గ్రామీణ ప్రాంతాలకు కూడా బీమా రక్షణ విస్తరింపజేసి, పాలసీదారులకు చెల్లింపులు బాధ్యతగాను, సకాలంలోనూ చేస్తూ, దేశాభివృద్ధికి నిధులను అందిస్తున్న ఎల్ఐసి




ని పరోక్షంగా ఈ నిర్ణయం దెబ్బతీస్తుంది. ప్రస్తుతం 74% పరిమితి ఉన్న ఈ పరిస్థితిలో కూడా, కొత్తగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆ మేరకు కూడా వచ్చింది లేదు, ఉపాధి అవకాశాల్ని సృష్టించింది లేదు, బీమా రక్షణను గ్రామీణ ప్రాంతాలకు అదనంగా విస్తరించింది లేదు, దేశాభివృద్ధికి సహకారం అందించింది లేదు. మరి ఎందుకని 100% ఎఫ్డిఐ ని అనుమతిస్తున్నారు? ఈ ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. అఖిల భారత బీమా ఉద్యోగ ఉద్యోగుల సంఘం (ఎఐఐఇఎ) ఆధ్వర్యంలో ఈ నిర్ణయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఈ బడ్జెట్ సమావేశాల్లో బీమా రంగంలో ఎఫ్ డి ఐ పెంచుతూ బీమా చట్ట సవరణ బిల్లు తీసుకొచ్చే అవకాశం ఉందని మేము అనుకుంటున్నాం. అదే జరిగితే మేము సమ్మెకైనా వెనకాడం.

## ఆర్జీఎం కళాశాలలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు.!

### -నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లికార్జున గుప్తా.





ఆంధ్ర ప్రగతి పాణ్యం ఫిబ్రవరి 01: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ నంద్యాల జిల్లా ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ సూచనలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా మరియు మోటార్ వాహన శాఖ సహకారంతో ఆర్ జి యం కళాశాలలో రోడ్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మరియు కాలేజీ బస్సు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ నిబంధనలు, ఉల్లంఘనలు, వాటికి విడించబడే జరిమానాలు గురించి అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాలను నివారించి, ప్రయాణ భద్రతను మెరుగుపరిచేలా ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ఎంత ముఖ్యమో అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్, డాష్ క్యామ్, మరియు సీసీ టీవీ కెమెరాలు కాలేజీ బస్సుల్లో అమర్చడం ఎంత అవసరమో వివరించారు. డ్రైవింగ్ లోనూ, ప్రయాణ భద్రతలోనూ వీటి పాత్ర కీలకమని, ప్రమాదాల సమయంలో ముఖ్యమైన ఆధారాలను ఇవి అందించగలవని నిపుణులు వివరించారు. డ్రైవర్లకు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ పద్ధతులపై సూచనలు ఇవ్వగా, విద్యార్థులకు రహదారి భద్రత మార్గదర్శకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో రోడ్డు భద్రతపై అవగాహన కలిగించడం, బాధ్యతాయుతమైన ప్రయాణ సంస్కృతిని ప్రోత్సహించడం ప్రధాన ఉద్దేశ్యంగా పెట్టుకున్నారు. చివరగా, ట్రాఫిక్ నిబంధనలపై సందేహాలను నివృత్తి చేసే ప్రశ్నోత్తర సెషన్ నిర్వహించాము.

## మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించండి

### -సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 01: మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అర్బన్ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించేందుకు వనమిత్ర పేరుతో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని ఇందుకోసం 9552300009 మొబైల్ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలను అందించనుందని భవిష్యత్తులో 500 రకాల సర్వీసులకు పొడిగిస్తోందని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవల వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పొంది అమలు చేయాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ, పిజిఆర్ఎస్, ఏపీఎస్ఆర్టీసీ, ఎనర్జీ సర్వీసెస్, మునిసిపల్, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖలకు సంబంధించిన సేవలను ప్రారంభించారని వాట్సాప్ ద్వారానే సర్వీసులను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల సర్వేలను సచివాలయ సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డేటా బేస్ పక్కాగా ఉంటే పాలన సంస్కరణలకు ఉపయోగపడుతుందని తప్పుడు




డేటాను నమోదు చేయడం వల్ల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వేలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో 30 వేల యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తిచేసిన ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్లలో 7,285 యూనిట్లు వినియోగంలో లేనట్లు నివేదించారని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్ల అన్నిటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ కమర్షియల్ కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థను కూడా ఎంఎస్ఎంఇ యూనిట్ గా పరిగణించి సర్వే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌస్ హెూల్డ్ డేటాను క్యాప్చరింగ్ చేసి జియో కోఆర్డినేట్ చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హెూల్డ్ డేటాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పరస్పర వ్యవసాయ సంఘాల లబ్ధిదారుల ఈ కేవైసీ ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
ఆదివారం 2 ఫిబ్రవరి 2025

## మంత్రి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఫిబ్రవరి 01:
బిజెపి నూతన నంద్యాల జిల్లా అధ్యక్షునిగా అభిరుచి మధు ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ తో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఇరువురు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి మహిళ కల్పనా చావ్లా సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



ఆంధ్ర ప్రగతి డోన్ ఫిబ్రవరి 01:
అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి మహిళ కల్పనా చావ్లా వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో అంతరిక్షంలోకి వెళ్ళిన మొదటి మహిళ కల్పనా చావ్లా గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

## ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు,





ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల టౌన్ ఫిబ్రవరి 01: నంద్యాల శ్రీరామకృష్ణ వివేకానంద ఆడిటోరియంలో క్యాన్సర్ వ్యాధిపై విద్యార్థినిలకు ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉదయానంద కారికినోస్ క్యాన్సర్ సెంటర్ గైకనాలజిస్ట్ డాక్టర్ గీతావాణి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళల్లో బ్రెస్ట్ మరియు గర్భాశయ క్యాన్సర్ వంటి విషయాలను బహిర్గతం చేయడానికి మొహమాట పడితే భవిష్యత్తులో ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలియజేశారు క్యాన్సర్ను ప్రాథమిక దశలో గుర్తించగలితే చికిత్స ద్వారా నిరోధించగలమన్నారు. ఫిబ్రవరి 4వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కారికినోస్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు 7000 రూపాయల విడుదల టెస్టులు 1850 రూపాయలకు పురుషులకు 1300 టెస్టులు 700 రూపాయలకు చేయడం జరుగుతుందన్నారుకళాశాల మేనేజర్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు క్యాన్సర్ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సమాజాన్ని చైతన్యవంతం చేయవలసిన అవసరం ఉందన్నారు.

## కర్నూలు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నా

**-రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**..శివ స్వాములకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి**



**కర్నూలు** ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-
కర్నూలు నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కష్టపడుతున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ లో శ్రీశైలం శివదీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో శివదీక్ష స్వాములకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని మంత్రి టి.జి భరత్ ప్రారంభించారు. శివ స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ ఎంతో నిష్టతో దీక్ష స్వీకరించిన శివ స్వాములు దీక్ష అనంతరం కూడా అదే నిష్టను కొనసాగించాలని సూచించారు. అన్నదానం కార్యక్రమంలో తమ టిజివి సంస్థల తరుపున భాగమవ్వడం అదృష్టంగా భావిస్తానన్నారు. 25 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు.

## విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**






ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఫిబ్రవరి 01:
ప్రభుత్వ ఆదేశాలననుసరించి విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పాఠశాల పునర్ వ్యవస్థీకరణపై సమీక్ష నిర్వహించారు. డీఈఓ జనార్ధన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థీ నష్టపోకుండా విద్యార్థులకు అనుకూలంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు చేసే రాకపోకలు, సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు కూడా ఎటువంటి నష్టం జరగకూడదని, అందుబాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృథా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషిచేయండి.!

**-రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి.**





ఆంధ్ర ప్రగతి కర్నూలు ఫిబ్రవరి 01:
వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ భలో పేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు కృషిచేయలని మాజీ మంత్రి వైఎస్సార్సీపీ రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియువైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాలలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్రెడ్డి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా స్థాయిలో వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో వివిధ హెూదాల్లో కార్యవర్గ సభ్యులను వివిధ పదవుల్లో నియమించడం జరిగింది. ఈ మేరకు వారు పదవీ ప్రమాణస్వీకారం చేపట్టడం జరిగింది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జెడ్పీ అధ్యక్షుడు పాపిరెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నందికోట్కూరు ఇంచార్జి డా. ధార సుధీర్, శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జి శిల్పా భువనేశ్వర్రెడ్డి, భూమా కిషోర్ రెడ్డి, రాష్ట్ర వైఎస్సార్సీపీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు డా. శశికళారెడ్డి, తదితర నియోజకవర్గ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో రాయలసీయ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ...వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ భలోపేతానికి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు, పార్టీ సంస్థాగతంగా భలపడేందుకు ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు, నేడు వివిధ హెూదాల్లో పదవీ బాధ్యతలను చేపట్టిన ప్రతి ఒక్కరు కృషిచేయాలని కోరారు. పార్టీలో ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషిచేస్తున్న వారిని గుర్తించి వారికి సమున్నత స్థానాన్ని కల్పించడం జరిగిందని, వారందరు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ విజయానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎంగా చేసుకోవడానికి పట్టుదలతో పనిచేయాలని కోరారు. ప్రతి నియోజకవర్గంలోని ఇంచార్జిలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నాయకులు సమిష్టిగా పనిచేసి విజయానికి కృషిచేయాలన్నారు. ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూ... పార్టీ భలోపేతానికి, విజయానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని కోరారు. నంద్యాల జిల్లాలో వైఎస్సార్సీపీ నాయకులుకు, కార్యకర్తలకు బధ్రత లేదని, రక్షణ కరువైదన్నారు. ఇటీవల గడివేములలో పొగాకు పంటను కాల్చిన ఘటన గురించి తెలియజేస్తూ పోలీసుల వైఖరిని తప్పుబట్టారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికి పథకాలను అందించామని, నేడు ఆపరిస్థితి లేదని విమర్శించారు. కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని, గ్రామస్థాయి నుండి పార్లమెంట్ స్థాయి వరకు భలంగా పనిచేయాలని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో మనమందరం పార్టీ విజయానికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు.

## నాగబాబుకు మంత్రి పదవికి బ్రేక్ పడినట్లేనా..!



ఆంధ్ర ప్రదేశ్ అమరావతి ఫిబ్రవరి 01:
మెగా బ్రదర్ నాగబాబు విషయంలో ప్లాన్ మారుతోందా? ఆయన పదవి విషయంలో సరికొత్తగా ఆలోచిస్తున్నారా? రూటు మార్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కొద్ది రోజుల కిందట నాగబాబును ఏపీ క్యాబినెట్లోకి తీసుకుంటామని చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నెలలు గడుస్తున్నా.. దానికి సంబంధించి సన్నాహాలు జరగడం లేదు. ఎలా మంత్రి పదవి ఇస్తారో ఇంతవరకు బయటపడటం లేదు. కనీసం దానిపై ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. అయితే ఇప్పుడు నాగబాబు విషయంలో అనూహ్యంగా నిర్ణయం మార్చినట్లు తెలుస్తోంది. నాగబాబుకు మంత్రి పదవి కాకుండా మరో పదవి ఇచ్చేందుకు చంద్రబాబు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే ఈ నిర్ణయాన్ని మార్పు చేసుకున్నట్లు తెలుస్తోంది.

-కూటమి సమన్వయానికి కృషి.. జనసేనతో పాటు కూటమి సమన్వయానికి నాగబాబు ఎంతో కృషి చేశారు. కూటమి తరుపున ప్రచారం కూడా చేశారు. వాస్తవానికి ఆయన అనకాపల్లి ఎంపీ స్థానాన్ని ఆశించారు. పొత్తులో తప్పకుండా దక్కుతుందని భావించారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. అయితే ఆ సీటు బిజెపికి కేటాయించడంతో నాగబాబు త్యాగం చేయాల్సి వచ్చింది. ఎన్నికల్లో ఎక్కడ కూడా ఆయన పోటీ చేయలేదు. దీంతో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నాగబాబుకు పదవి ఖాయమని ప్రచారం నడిచింది. టీటీడీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి అప్పగిస్తారని అప్పట్లో టాక్ నడిచింది. అటు నామినేటెడ్ పోస్టుల జాబితాలను సైతం ప్రకటించారు. మొన్నటికి మొన్న మూడు రాజ్యసభ పదవులను సైతం భర్తీ చేశారు. ఆ సమయంలో సైతం చివరి వరకు నాగబాబు పేరు వినిపించింది. ఆయనకు చాన్స్ దక్కకపోవడంతో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకుంటామని ప్రకటించారు. ఇది జరిగి నెలలు దాటుతున్న ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు.

-సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ.. ప్రస్తుతం విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభకు ఖాళీ అయింది. ఈ పదవికి సంబంధించి ఉప ఎన్నికకు ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేస్తోంది. ఈ తరుణంలో ఆ పదవికి నాగబాబుకు ఎంపిక చేస్తారని టాక్ ప్రారంభం అయింది. దానికి కారణాలు లేకపోలేదు. నాగబాబును ఏపీ క్యాబినెట్ లోకి తీసుకోవడం పవన్ కళ్యాణ్ తో పాటు చంద్రబాబుకు సులువే. కానీ నాగబాబును తీసుకోవడంతో క్యాబినెట్లో అన్నదమ్ములకు చోటు ఇచ్చినట్టు అవుతుంది. అయితే అది జనసేనకు మైనస్ చేస్తుందన్నది పవన్ ఆలోచన. నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ప్రకటించగానే చాలా రకాలుగా విమర్శలు వచ్చాయి. అయితే ఇవేవీ పట్టించు కోకుండా నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని ఒక నిర్ణయానికి కూడా వచ్చారు. అయితే అనూహ్యంగా విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభ పదవి ఖాళీ అయింది. అందుకే ఇప్పుడు చంద్రబాబుతో పాటు పవన్ మనసు మార్చుకున్నట్లు సమాచారం.

-మూడున్నర ఏళ్ల పాటు ఎంపీగా..మరో మూడున్నర ఏళ్ల పాటు విజయసాయిరెడ్డి పదవి ఉంది. అంటే ఆ పదవిని తీసుకుంటే నాగబాబు మూడున్నర ఏళ్ల పాటు ఎంపీగా కొనసాగవచ్చు. ఇప్పటికే ఈ పదవి కోసం కూటమిలో చాలామంది ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. చివరకు చంద్రబాబుతో పాటు పవన్ నాగబాబుకు అవకాశం ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పైగా జనసేన తరఫున జాతీయ రాజకీయాల్లో నాగబాబుకు బాధ్యతలు అప్పగించ వచ్చని పవన్ ఆలోచన చేస్తున్నారట. మొత్తానికైతే నాగబాబు రాష్ట్ర మంత్రి అవుతారని అంతా భావించారు. కానీ ఆయన ఎంపీగా మరి పెద్దల సభలో అడుగు పెట్టాలని ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అటు రాజకీయ పరిస్థితుల సైతం అలానే ఉండడంతో.. దానికి జై కొట్టారు చంద్రబాబు, పవన్. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# నియోజకవర్గాలను పెంచేందుకు కేంద్రం కసరత్తు ప్రారంభం

ఆంధ్ర ప్రగతి న్యూడిల్లీ ఫిబ్రవరి 01: ఏపీలోఅన్ని రాజకీయ పార్టీలు ఎదురు చూస్తున్న అసెంబ్లీ, పార్లమెంటు సీట్లను పెంచే క్రతువు ప్రారంభం కానుంది. విభజన చట్టం ప్రకారం.. రాష్ట్రానికి మరో 50 అసెంబ్లీ సీట్లు రావాల్సి ఉంది. ఇక, నియోజక ర్గాల పునర్ విభజన ప్రకారం.. 5-8 పార్లమెంటు స్థానాలు కూడా పెరగాల్సి ఉంది. వీటిపై ఎప్పటికప్పుడు చర్చ జరుగుతున్నా.. అడుగులు ముందుకు పడడం లేదు. కానీ, పార్టీలకు మాత్రం నియోజకవర్గాలు పెంచితే.. తమకు ఇబ్బందులు తప్పుతాయన్న అభిప్రాయం కనిపిస్తోంది.



రాష్ట్రంలో నాయకుల సంఖ్య పెరుగుతోంది. యువతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్న పార్టీలు కనిపిస్తున్నాయి. అదేసమయంలో అనూహ్య కారణాలతో కొత్త నేతలు కూడా అప్పటికప్పుడు పుట్టుకువస్తున్నారు. ఉదాహరణకు బాపట్ల ఎంపీ.. కృష్ణ ప్రసాద్ కొత్త నాయకుడు. అప్పటి వరకు రాజకీయ నేపథ్యం తక్కువే. కానీ, ఎన్నికల సమయంలో ఆయన టికెట్ పొందారు. దీనివల్ల.. సీనియర్లు, టికెట్ ఆశించిన వారు కూడా తప్పుకోవాల్సి వచ్చింది. ఇక, ఇతర నియోజకవర్గాల్లోనూ.. సిట్టింగులను తప్పించారు.

ఇక, వైసీపీ విషయానికి వస్తే.. కొత్తతరం నాయకులను రాజకీయాలకు పరిచయం చేస్తోంది. దీంతో సీనియర్లను తప్పించి.. సామాజిక వర్గాల ఆధారంగా టికెట్లను పంపిణీ చేసింది. ఈ రెండు పార్టీల పరిస్థితి నాయకులు ఎక్కువ-అవకాశాలు తక్కువ అన్నట్టుగా మారింది. దీంతో వైసీపీ, టీడీపీలు రెండూ కూడా.. గతంలో అధికారంలో ఉనప్పుడు.. అసెంబ్లీ సీట్ల పెంపుపై కసరత్తు చేశాయి. 2017-18 మధ్య చంద్రబాబు దీనిపై పెద్ద తీర్మానమే చేసి కేంద్రానికి ఇచ్చారు. అయినప్పటికీ.. 2026 వరకు కుదరదని అప్పట్లో కేంద్రం తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో తాజాగా ఏపీ, తెలంగాణలకు పునర్విభజన చట్టం ప్రకారం అసెంబ్లీ, దేశవ్యాప్తంగా జనాభా ఆధారంగా పార్లమెంటు నియోజకవర్గాలను పెంచేందుకు కేంద్రం కసరత్తు ప్రారంభించింది. దీనిపై పార్లమెంటు ఆమోదం పొందాల్సిన నేపథ్యంలో శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల రెండో విడతలో నియోజకవర్గాల పునర్ విభజనపై ముసాయిదా బిల్లును తీసుకురానున్నట్టు తెలిసింది. ఈ ప్రక్రియ ఇప్పుడు మొదలైతే.. ఆరు మాసాల సమయం పట్టనుంది. దీనిని తిరిగి ఈ ఏడాది ఆమోదిస్తే.. వచ్చే ఏడాది నుంచి నియోజకవర్గాల పెంపు జరుగుతుందని భావిస్తున్నారు.

# బడ్జెట్‌పై కాంగ్రెస్ పెదవి విరుపు

### బీహార్ ఎన్నికల కోసం మాత్రమే తాయిలాలు - ఎక్స్ వేదికగా జైరామ్ రమేశ్ విమర్శలు

న్యూఢిల్లీగుడివాడ మెయిల్, ఫిబ్రవరి 1:
ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై విపక్ష కాంగ్రెస్ పెదవి విరిచింది. నాలుగు కీలక రంగాలను అభివృద్ధికి శక్తి ఇంజిన్లుగా పేర్కొనడంపై విమర్శలు గుప్పించింది. 'బడ్జెట్' రైలుకు అనేక ఇంజిన్లు ఉన్నాయని.. దీంతో ఇది కాస్త పట్టాలు తప్పిందని పేర్కొంది.



'వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, పెట్టుబడులు, ఎగుమతులు.. అనే నాలుగు ఇంజిన్ల గురించి ఆర్థికశాఖ మంత్రి మాట్లాడారు. అభివృద్ధికి ఇది శక్తి యంత్రాలుగా పని చేస్తాయన్నారు. కానీ, చాలా ఇంజిన్లు ఉన్న ఈ బడ్జెట్ పూర్తిగా పట్టాలు తప్పింది. త్వరలో బిహార్‌లో ఎన్నికలు జరగనున్నాయి. తమ ప్రయోజనాల కోసమే కేంద్రం ఆ రాష్ట్రంలో బొనాంజా ప్రకటించింది' అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మన్మోహన్‌సింగ్ హయాంలో అంతర్జాతీయ కంపెనీలు కోరుకున్న 2010 నాటి న్యూక్లియర్ డ్యామేజ్ యాక్ట్‌ను నాడు అరుణ్ జైట్లీ సూచనల మేరకు భాజపా దెబ్బతీసిందని మరో పోస్టులో కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను బుజ్జగించేందుకు.. తాజాగా ఆర్థిక మంత్రి చట్టాన్ని సవరించనున్నట్లు ప్రకటించారని ఆరోపించారు. బడ్జెట్‌పై కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ కూడా స్పందించారు. బడ్జెట్‌లో ఏ మాత్రం పస లేదని విమర్శించారు. గడిచిన పదేళ్లలో ఇదే అత్యంత బలహీనమైన బడ్జెట్ అని వ్యాఖ్యానించారు. ఈ బడ్జెట్‌లో సామాన్యులకు మేలు చేసే అంశం ఏమున్నదని ప్రశ్నించారు. అదేవిధంగా మహా కుంభమేళాలో తొక్కిసలాటపై తాము పార్లమెంట్‌లో చర్చను కోరుకుంటున్నామని గౌరవ్ గొగోయ్ చెప్పారు. మహాకుంభమేళా తొక్కిసలాటపై చర్చకు డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు అందరం వాకౌట్ చేశామని, అయినప్పటికీ చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందా లేదా..? అనే విషయంలో తమకు ఎలాంటి సమాచారం లేదని ఆయన అన్నారు. సభలో చర్చ ద్వారానే ఏ విషయంలోనైనా నిజానిజాలు బయటికి వస్తాయని గొగోయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

--------

# వైద్య విద్యార్థులకు శుభవార్త

### ఏటా పదివేల సీట్లు పెంచేలా ప్రతిపాదనలు రానున్న ఐదేళ్లలో 75వేల సీట్ల బడ్జెట్‌లో గ్యారెంటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :- వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. దేశవ్యాప్తంగా వైద్య సీట్లను పెంచబోతున్నట్లు వెల్లడించారు. ఈమేరకు శనివారం ప్రకటించిన కేంద్ర బడ్జెట్‌లో ఆమె పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి సంవత్సరానికి కనీసం 10 వేలు చొప్పున పెంచేందుకు కేంద్రం సిద్ధమైందన్నారు. ఇలా రానున్న ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు పెంచుతామని అన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం 23 ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్ (ఐఐటీ)కు కూడా నిర్మలమ్మ గుడ్‌న్యూస్ చెప్పారు. ఆయా ఐఐటీలలో సీట్ల సంఖ్యను రానున్న 10 ఏళ్లలో వందశాతం



పెంచుతామన్నారు. 2014 తర్వాత ఏర్పాటుచేసిన ఐదు ఐఐటీల్లో అదనపు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, తద్వారా సుమారు 6,500 మంది విద్యార్థులకు మేలు జరుగుతుందని సీతారామన్ వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, ఉన్నత విద్యలో పెట్టుబడులపై దృష్టిసారించడంలో భాగంగా దేశవ్యాప్తంగా ఐదు నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రాలను స్థాపించనున్నట్లు సీతారామన్ తెలిపారు. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్'కు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకునేందుకు, అందుకనుగుణం గా యువతను సన్నద్ధం చేయడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సుమారు రూ.500 కోట్లతో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఎడ్యుకేషన్‌ను ఏర్పాటుచేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# నిర్మలమ్మ బడ్జెట్‌కు ప్రధాని ప్రశంసలు



న్యూఢిలీఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :- కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలమ్మను ప్రశంసించినట్లు తెలుస్తుంది. పార్లమెంట్‌లో బ్జడెట్ ప్రసంగం అనంతరం ప్రధాని మోదీ నిర్మలాసీతారామన్ కూర్చున్న ప్రదేశానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 'అందరూ మిమ్మల్ని ప్రశంసిస్తున్నారు. బ్జడెట్ చాలా బాగుంది' అని మోదీ ఆమెతో పేర్కొన్నట్లు తెలుస్తుంది. మరోవైపు.. బ్జడెట్ ప్రసంగంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్పందించారు. 'ప్రధాని నరేంద్ర మోదీ హృదయంలో మధ్యతరగతి ప్రజలకు ఎల్లప్పుడూ చోటు ఉంటుంది. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది' అని ఆయన ట్వీట్ చేశారు.

--------------------

# బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

### రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత



న్యూఢిల్లీఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-::వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్‌కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

----------------------

# జనవరిలో రికార్డ్ స్థాయిలో జీఎస్టీ వసూళ్లు.. రెండో అత్యధిక వసూళ్లు

**ఏడాది ప్రాతిపదికన 12.3 శాతం పెరిగి రూ.1.96 లక్షల కోట్లుగా నమోదైన వసూళ్లు**

**10.4 శాతం పెరిగిన దేశీయ లావాదేవీల వసూళ్లు**

**దిగుమతి వస్తువులపై విధించిన పన్ను ద్వారా 19.8 శాతం పెరిగిన వసూళ్లు**




ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-
జనవరిలో జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, జీఎస్టీ వసూళు వార్షిక ప్రాతిపదికన 12.3 శాతం వృద్ధితో రూ. 1.96 లక్షల కోట్లకు చేరుకున్నాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోవడంతో జనవరిలో జీఎస్టీ వసూళ్లు భారీగా పెరిగాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.దేశీయ లావాదేవీల ద్వారా సేకరించిన జీఎస్టీ 10.4 శాతం పెరిగి రూ. 1.47 లక్షల కోట్లకు చేరుకుంది. దిగుమతులపై విధించిన పన్నుల ద్వారా వచ్చిన ఆదాయం 19.8 శాతం పెరిగి రూ. 48,382 కోట్లుగా నమోదైంది.
2024 ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ. 2.10 లక్షల కోట్లుగా నమోదైన తర్వాత రెండో అత్యధిక వసూళ్లు నమోదైన నెలల్లో ఈ జనవరి రెండో స్థానంలో నిలిచింది.
జనవరిలో జీఎస్టీ వసూళ్లు రూ. 1,95,506 కోట్లు కాగా, రీఫండ్స్ కింద రూ. 23,853 కోట్లు విడుదల చేశారు. రీఫండ్స్ అనంతరం సవరించిన జీఎస్టీ వసూళ్లు రూ. 1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. డిసెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు రూ. 1.77 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

# కడపలో మహానాడు... టీడీపీ రాజకీయ సంచలనం!

ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-
వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడపలో ఈసారి తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పొలిట్ బ్యూరో లో నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిసింది. మహానాడు టీడీపీకి ఒక పండుగ. పార్టీలో ఉన్న క్యాడర్ మొత్తం ఎంతో ఉత్సాహంగా పాల్గొంటుంది. ఇక చూస్తే 2023లో రాజమండ్రిలో టీడీపీ మహానాడు జరిగింది. ఆనాడు రాజమండ్రిలో నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా పార్టీ కార్యక్రమాలు సాగాయి. సూపర్ సిక్స్ పథకాల గురించి ఆనాడే ప్రస్తావించారు. దాంతో గోదావరి జిల్లాలలో రాజకీయం గేర్ మార్చింది మహానాడు. అలా వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కకుండా చేసి కూటమి కట్టి మరీ టీడీపీ గోదావరి తీరంలో రాజకీయాన్ని తమ వైపు తిప్పుకుంది. ఇక 2024లో మహానాడు నిర్వహించలేదు. అప్పటికి ఏపీలో ఎన్నికలు పూర్తి అయిపోయాయి. ఫలితాల కోసం వేచి చూసే పరిస్థితి ఉంది. దాంతో వచ్చేసారికి ఘనంగా నిర్వహిద్దామని భావించి మహానాడుని వాయిదా వేశారు. ఇక ఇపుడు చూస్తే టీడీపీ బంపర్ విక్టరీ కొట్టి పూర్తి ఉత్సాహంలో ఉంది. పైగా వైసీపీ దారుణమైన ఓటమిని మూటగట్టుకుని కునారిల్లుతోంది. జగన్ సొంత జిల్లా ఆ పార్టీకి కంచుకోట అయిన కడపలో పది అసెంబ్లీ సీట్లు ఉంటే కేవలం మూడు మాత్రమే వైసీపీకి గత ఎన్నికల్లో దక్కాయా అంటే ఆ పార్టీ పరిస్థితి ఎలా అయింది అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. అంతే కాదు 52 అసెంబ్లీ సీట్లు ఉన్న రాయలసీమలో వైసీపీకి అరడజన్ సీట్లు కంటే కూడా తక్కువ వచ్చాయి. దాంతో రాయలసీమలో వైసీపీ గాలి పూర్తిగా తగ్గిపోయిందని టీడీపీ భావిస్తోంది. దాంతో తమకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని మరింతగా పదిలపరచుకుని రాయలసీమలో పూర్తి స్థాయిలో




పటిష్టం కావాలని చూస్తోంది.ప్రభుత్వం సైతం రాయలసీమ అభివృద్ధికి పెద్ద పీట వేస్తోంది. ఇపుడు రాజకీయంగా కూడా సీమలో సైకిల్ ని నిరంతరంగా పరుగులు పెట్టించాలని టీడీపీ చూస్తోంది. అందుకే రాయలసీమకు గుండెకాయ లాంటి కడపను ఈసారి మహానాడుకు ఎంచుకుంది. మే నెల 27 28 తేదీలలో రెండు రోజుల పాటు సాగే మహనాడుకు ఇప్పటి నుంచే సన్నాహాలు చేయాలని పార్టీ నుంచి ఆదేశాలు వెళ్ళాయి. కడప గడపలో వైసీపీని నిర్వీర్యం చేయడం జగన్ సొంత ఇలాకాలో బస్తీమే సవాల్ విసరడం ద్వారా సీమలో రాజకీయాన్ని ఏకపక్షం చేయాలని టీడీపీ వ్యూహ రచన చేస్తోంది. మరి కడపలో టీడీపీ మహానాడు అంటేనే రాజకీయ సంచలనంగా ఉంటుంది. ఈ మహానాడులో చంద్రబాబు లోకేష్ సహా కీకల నేతలు ఏ విధంగా ప్రసంగాలు చేస్తారు, వైసీపీని జగన్ ని ఎలా టార్గెట్ చేస్తారు అన్నది చూడాల్సిందే.

# ఆర్థిక వృద్దికి తోడ్పాటు ఇచ్చే చర్యలేవీ ?




కేంద్ర బడ్జెట్ ఊరించేలా మాత్రమే ఉంది. కొందరికి వరాలు..కొందరికి నిరాశ ఎప్పటిలాగే నుంది. అలాగే ఇన్‌కమ్ ట్యాక్స్ 12 లక్షల వరకు మినహాయింపు చూపినా..స్లాబుల్లో మాత్రం మళ్లీ కొర్రీలు పెట్టారు. అంటే ఓ చేత్తో ఇవ్వడం..మరో చేత్తో లాగేసుకునే రకంగానే ఉందని అర్థం అవుతోంది. జీతాలు పెరిగినా లాభం లేని పరిస్తితి ఉంది. పిఆర్‌సిలు వేయడం ద్వారా జీతాలు పెరిగినా...ఇన్‌కమ ట్యాక్స్ విషయంలో మాత్రం పెద్దగా లబ్ది ఉంటుందా అన్నది ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం అదుపు చేసి, రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ బడ్జెట్ ప్రసంగంలో కానరాలేదు. దీనికితోడు ఆర్థిక సర్వేపైనా దిద్దుబాటు చర్యలు కానరాలేదు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం వంటివన్నీ యధావిధిగానే ఉన్నాయి. చిన్నతరహా పరిశ్రమలకుక్రెడిట్గ్యారెంటీ పెంచడం కొంత ఊతమిచ్చే విషయంగానే చూడాలి. నిజానికి దేశంలో ప్రజల కొరుగోలు శక్తి పెరగాలి. వస్తువుల ధరలు తగ్గాలి. నిత్యవసర వస్తువుల ధరలు దిగిరావాలి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గితేనే పేద, మధ్యతరగతి ప్రజలు ఏదైనా కొనగలరు. మార్కెట్లో డబ్బులు చలామణి కావాలి. అందుకు అనుగుణంగా వస్తూత్పత్తి కూడా పెరగాలి. ఆహారధాన్యాల దిగుబడులు పెరగడంతో పాటు,వాటి ఎగుముతుల కూడా ఇతోధికంగా పెరగాలి. అలాగే దేశంలో ఇప్పటికీ పప్పు దినుసులు, వంటనూనెల కొరత అధికంగా ఉంది. ఆ కొరతను అధిగమించేందుకు ఇప్పటికీ భారీ పరిమాణంలో వాటిని దిగుమతి చేసుకుంటున్నాం. అవసరాన్ని మించి తృణ ధాన్యాలు ఉత్పత్తి చేయడాన్ని నిలువరించి పప్పులు, నూనెగింజల ఉత్పత్తిని పెంచడం అవసరమన్న విషయం సర్వే తేల్చి చెప్పింది. ఒకపక్క మార్కెట్ ధరల్లో ఆటుపోట్ల నుంచి రైతులకు రక్షణ కల్పించేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు కావడంతో పాటు మరోపక్క సాధారణ గృహస్థులకు రక్షణ కల్పించే సమాంతర వ్యవస్థ ఒకటి ఉండాలని సూచించింది. ఇక ఎగుమతులు ఉత్తేజితం చేయాలంటే వాణిజ్య సంబంధిత వ్యయాలు తగ్గించేందుకు చర్యలు తీసు కోవాలని తేల్చి చెప్పారు. అప్పుడే భారత్ పోటీ సామర్థ్యం పెంచుకోగలుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలతో పోల్చితే అంతంతమాత్రంగానే ఉన్నదన్న విషయం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే తేల్చి చెప్పింది. మన ఆర్థిక వృద్ధిరేటు ఇప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలన్నింటితో పోల్చితే బలంగానే ఉన్నప్పటికీ దేశీయంగాను, అంతర్జాతీయంగాను పలు సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రధానంగా డాలర్‌తో మారకం విషయంలో రూపాయి విలువ పడిపోతోంది. దీంతో దిగుబడులపైన తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు 6.3 నుంచి 6.8 శాతం మధ్యన ఉండవచ్చునని అంచనా వేసినా, అందుకు తగ్గట్లుగా చర్యలు ఉండాల్సిందే. దేశంలో శ్రమశక్తిని వినియోగించుకుని వస్తూత్పత్తిని పెంచితే తప్ప ఇది సాధ్యం కాదు. 2047 నాటికి వికసిత్ భారత్ కావాలన్న లక్ష్యం నెరవేరాలంటే ఈ వృద్ధిరేటు ఏ మాత్రం సరిపోదు. ఏడాదికి సగటున ఎనిమిది శాతం వృద్ధిని సాధిస్తే తప్ప మనం ఆ లక్ష్యాన్ని చేరడం సాధ్యం కాదు. గత కొన్నేళ్లుగా ఉన్న సానుకూలతలు క్రమక్రమంగా కనుమరుగవుతున్నాయి. అంతర్జాతీయంగా వస్తున్న ఒడిదుడుకుల కారణంగా ఆర్థిక వ్యవస్థల్లో తరచూ మందగమనం ఎదురవుతోంది. ఎగుమతుల రంగం ఎదురీదుతోంది. ప్రస్తుతం ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం వాటా కేవలం 2 శాతం మాత్రమే ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం లో మన ఎగుమతుల వృద్ధిరేటు 1.6 శాతానికే పరిమితం అయింది. ఈ క్రమంలో ప్రపంచంలో మన వాణిజ్య ఉత్పత్తులకు డిమాండ్ పెరిగేలా చేయాలి. చైనా వస్తూత్పత్తి రంగంలో ముందుస్థానంలో ఉంది. చైనా వస్తువులు ప్రపంచ మార్కెట్ ను శాస్తిస్తున్నాయి. దీంతో చైనా ఆర్థికంగా బలడపడానికి కారణం అవుతోంది. ఇకపోతే దేశీయంగా కొనుగోలు శక్తి పెరిగే ఉద్దీపనలు బడ్జెట్‌లో కానరాలేదు. వేతనజీవులు, మధ్యతరగతి జీవులు సొంతింటి కల నిజం చేసుకునేలా చర్యలు లేవు. ఇలాచేసివుంటే ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం ఉంటుంది. నిర్మాణ రంగానికి సంబంధించిన వస్తువుల ధరలు తగ్గాలి. అలాగేవాటిపై జిఎస్టీ తగ్గాలి. రియల్ రంగం పుంజుకుంటే దానితో పెనవేసుకున్న అనేక రంగాలు వృద్ధిలోకి వస్తాయి. నిరుద్యోగం బాగా తగ్గుతుంది. విదేశాల నుంచి ఎదురవుతున్న సవాళ్లయితే దేశీయంగా ద్రవ్యోల్బణం పెనుభూతంగా ఉంది. గత ఏడాది రుతుపవనాల సానుకూలత కారణంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కొనుగోలుశక్తి పెరిగినప్పటికీ నగర జీవులు మాత్రం ధరల కాటుకు విలవిలలాడుతూనే ఉన్నారు. ఫలితంగా వారి కొనుగోలు శక్తి తగ్గిపోయింది. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని తట్టుకోగల రీతిలో వారి వేతనాలు పెరగడంలేదు. ఈ అస్థిరతల నుంచి బయటపడి నిలకడ వృద్ధిరేటు సాధించాలంటే భిన్న రంగాల్లో సంస్కరణలు చేపట్టక తప్పదన్న విషయం ఆర్థిక సర్వే నివేదికలో తేల్చి చెప్పారు. దేశీయంగా వృద్ధికి ఊతం ఇచ్చే రంగాలను ఉత్తేజితం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించింది. ప్రధానంగా వాణిజ్యం, ఎగుమతులు, పారిశ్రామిక రంగాల విషయంలో నియంత్రణలు సడలించడం, సుంకాలు హేతుబద్ధం చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నది ఆర్థిక సర్వే సారాంశం. చిన్నతరహా పరిశ్రమలకు ఇతోధికంగా ప్రోత్సాహకాలు లభించాలి. అలాంటి చర్యలు తీసుకోవడంతో పాటు మితిమీరిన నియంత్రణలను సడలించి పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించాలని సర్వేలో సూచించారు. ఆర్థిక వ్యవస్థ ఉత్తేజితం కావాలంటే మధ్యతరగతి ప్రజల ఆదాయాలు పెరగాలి. వారి కొనుగోలు శక్తి పెరగాలి. మొత్తం మీద ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల నుంచి బయటపడి దేశం స్థిరమైన వృద్ధిరేటు సాధించే దిశగా అడుగేయాలంటే సంస్కరణలను ఆశ్రయించక తప్పదు.

# తిరుమల కోటా దర్శనాల్లో మార్పు

**- 4న రథసప్తమి వేడుకలు - 4వ తేదీ జరిగే దర్శనాలను 11వ తేదీకి మార్పు**

తిరుమల,ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-



తిరుపతి భక్తులకు దర్శనాన్ని సులభతరం చేసేందుకు ఎప్పటికప్పుడూ టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలో ప్రతినెలా అందిస్తోన్న స్థానిక కోటా కూడా ఎంతో కీలకమని చెప్పవచ్చు. ఈ కోటా ద్వారా ప్రతి నెలలో మొదటి మంగళవారం భక్తులు తిరుమల, తిరుపతిలోని ప్రముఖ దేవాలయాలను సందర్శించవచ్చు. అయితే ఈనెలలో కొన్ని మార్పులు తీసుకొచ్చినట్టు టీటీడీ ప్రకటించింది. ఈనెల మొదటి మంగళవారమైన 4వ తేదీన రథసప్తమి పర్వదినం ఉంటుంది. ఈ సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో స్థానిక కోటా దర్శనాలు మార్చుడమైనది. గతంలో జరగాల్సిన 4వ తేదీన జరిగే దర్శనాలను 11వ తేదీ, రెండో మంగళవారానికి పొడిగించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ ఈ మార్పులను చేయడం జరిగింది. తాజా మార్పుల ప్రకారం తిరుమలలోని బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్, తిరుపతిలోని మహతీ ఆడిటోరియం ద్వారా 9వ తేదీ ఆదివారం టోకెన్లను జారీ చేయనున్నారు. ఈ టోకెన్లను భక్తులు 9వ తేదీన తీసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. భక్తులు ఈ మార్పు గురించి ముందుగానే తెలియజేసినట్లుగా టోకెన్లు పొందేందుకు మరిన్ని ఏర్పాట్లు చేయవలసినదిగా టీటీడీ సూచిస్తోంది. భక్తులు తమ స్థానిక కోటా దర్శనం కోసం తిరుమల లేదా తిరుపతిలోని ప్రత్యేకమైన కేంద్రాల్లో 9వ తేదీ ఆదివారం టోకెన్లను పొందవచ్చు. జారీ చేయబడ్డ టోకెన్లు మాత్రమే తగిన సదుపాయాలను కలిగి ఉంటాయి. భక్తులు ఈ మార్పులపై అవసరమైన జాగ్రత్తలు తీసుకుని, తమ దర్శనాలను సకాలంలో పూర్తి చేయడానికి ముందుగా ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఈ విధంగా టీటీడీ తిరుమల, తిరుపతి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలను తీసుకుంటోంది.

# భూభ్రమణాని వీక్షించగలం

**సోషల్ మీడియాలో అద్భుత చిత్రీకరణ దృశ్యాలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-



భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

----------------------------

# సచిన్‌కు కల్నల్ సికె నాయుడు జీవిత సాఫల్య పురస్కారం



ముంబై: భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం కనుల పండవగా జరిగింది. ముంబైలో జరిగిన కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఉత్తమంగా రాణించిన క్రికెటర్లకు పురస్కారాలు అందజేశారు. భారత క్రికెట్ దిగ్గజం మాస్టర్, బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌కు ప్రతిష్ఠాత్మకమైన కల్నల్ సికె నాయుడు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం లభించింది. భారత క్రికెట్‌కు సచిన్ అందించినసేవలకు గుర్తింపుగా ఈ గౌరవం లభించింది. ఐసిసి చీఫ్ జైషా చేతుల మీదుగా సచిన్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. పాలి ఉమ్రిగర్ పురస్కారం భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాకు లభించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన బుమ్రాకు ఉమ్రిగర్ అవార్డు దక్కింది. ఉత్తమ అంతర్జాతీయ మహిళా క్రికెటర్ అవార్డును టీమిండియా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన నిలిచింది. 2024 సంవత్సరంలో మంధాన అసాధారణ బ్యాటింగ్‌తో అలరించిన సంగతి తెలిసిందే.ఇక ఉత్తమ అంతర్జాతీయ అరంగేట్రం క్రికెటర్ అవార్డు (పురుషుల) విభాగంలో యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌దక్కించుకున్నాడు. మహిళల విభాగంలో ఈ అవార్డు ఆశా శోభనకు లభించింది. బిసిసిఐ ప్రతేక అవార్డును రవిచంద్రన్ అశ్విన్ దక్కించుకున్నాడు. వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్‌గా మంధాన నిలిచింది. వన్డేల్లో అత్యధిక వికెట్లను పడగొట్టిన విమెన్స్ క్రికెటర్ అవార్డును దీప్తి శర్మ దక్కించుకుంది. రంజీ ట్రోఫీ ప్లేట్ విభాగంలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా మోహిత్ జాంగ్ర, అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా అగ్ని చోప్రాలు మాధవ్‌రావ్ సింధియా అవార్డును అందుకున్నారు. ఎలైట్ గ్రూప్ విభాగంలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా రికీ భూయ్, అత్యధిక వికెట్లు పడగొట్టిన క్రికెటర్‌గా తనయ్ త్యాగరాజన్ నిలిచారు. వీరికి కూడా మాధర్‌రావ్ సింధియా ఉత్తమ క్రికెటర్ అవార్డులు లభించాయి. ఇక బెస్ట్ పెర్ఫామెన్స్ ఇన్ బిసిసిఐ డొమెస్టిక్ క్రికెట్ టోర్మమెంట్ పురస్కారాన్ని ముంబై టీమ్ సొంతం చేసుకుంది. లాలా అమర్‌నాథ్ బెస్ట్ ఆల్‌రౌండర్ (రంజీ ట్రోఫీ) అవార్డును తనుశ్ కోటియన్ దక్కించుకున్నాడు.

# గిగ్ కార్మికులకు ఐడి కార్డులు, ఈశ్రమ్ పోర్టల్ రిజిస్ట్రేషన్



న్యూఢిల్లీ: గిగ్ కార్మికులకు సాయపడేందుకుగాను ఐడి కార్డులు, ఈశ్రమ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం తెలిపారు. పట్టణాలలోని కార్మికుల ఆర్థిక, సామాజిక స్థాయిని పెంచేందుకు కూడా ఈ స్కీమ్‌ను అమలుచేయనున్నట్లు ఆమె వివరించారు. '%ా%ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల గిగ్ వర్కర్లు న్యూ ఏజ్ సర్వీసెస్ ఎకనామీకి మహా చైతన్యాన్ని అందిస్తారు. వారి సహకారాన్ని గుర్తించి, మా ప్రభుత్వం వారికి గుర్తింపు కార్డులు, ఈశ్రమ్ పోర్టల్‌లో వారి పేర్ల నమోదుకు ఏరాట్లు చేస్తోంది' అన్నారు.అంతేకాక వారికి ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన(పిఎంజెఎవై) క్రింద ఆరోగ్య వసతులు కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఇదే సందర్భంలో నిర్మలా సీతారామన్ వచ్చే ఏడాది మెడికల్ కాలేజ్‌లు, ఆసుపత్రులలో 10000 సీట్లు, రాగల ఐదేళ్లలో 75000 సీట్లను అదనంగా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంతేకాక వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం అన్ని జిల్లా ఆసుపత్రులలో డేకేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటుచేయబోతున్నట్లు తెలిపారు.

# నేడు వసంత పంచమి

**అక్షరాభ్యాసాలకు బాసర సిద్ధం**

బాసర,ఫిబ్రవరి 1ఆంధ్ర ప్రగతి :-



మాఘమాసం మొదలైంది. ఈ నెలలోనే చదువుల తల్లి సరస్వతి పుట్టిన రోజు వచ్చింది. అయితే వసంతపంచమి కూడా ఏ తేదీ అన్న మీమాంస ఏర్పడింది. ఈ ఏడాది వసంత పంచమి ఫిబ్రవరి2వ తేది వచ్చింది. ఆ రోజును వసంత పంచమి అంటారు. హిందూ మతానికి చెందిన చదువుకునే పిల్లలు వసంతపంచమి రోజు సరస్వతి దేవిని పూజిస్తారు. కొత్తగా చదువులోకి అడుగుపెట్టేవారికి ఆరోజు అక్షరాభ్యాసం చేయిస్తారు. ఇందుకోసం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసరలో భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం 5వ తిధిన వసంత పంచమి జరుపుకుంటాం. క్రోధినామ సంవత్సరంలో వసంత పంచమి ఘనంగా జరుపుకుంటున్నారు. సరస్వతీదేవిని విశేషంగా పూజించి, ప్రత్యేకంగా నైవేద్యాలను సమర్పించి, పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, వారు ఉన్నతంగా ఎదగాలని కోరుకుంటారు. ధృక్ పంచాంగం ప్రకారం .. ఫిబ్రవరి 2 ఆదివారం మధ్యాహ్నం నుంచి పంచమి తిథి మొదలైంది.. ఫిబ్రవరి 3 సోమవారం ఉదయం 10.15 వరకు మాత్రమే ఉంది. సూర్యోదయానికి తిథి పరిగణలోకి తీసుకుంటాం కాబట్టి..వసంతపంచమి ఫిబ్రవరి 3 సోమవారమే జరుపుకోవాలని కొందరి వాదన. అక్షరాభ్యాసాలు నిర్వహించేవారు, ప్రత్యేక పూజలు చేసేవారు ఫిబ్రవరి 3 వతేదిఉదయం పది గంటల లోపే ముగించుకోవాలని పండితులు సూచిస్తున్నారు. వసంత పంచమి రోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తే విద్యాంతులు అవుతారని భక్తుల నమ్మకం. అందుకే వసంత పంచమి ఘడియల్లో అక్షరాభ్యాసానికి ముహూర్తంతో సంబంధం లేకుండా చూడకుండా అక్షరాభ్యాసాలు చేస్తారు. ఆరోజు సరస్వతి దేవి చదువుల తల్లి పుట్టిన రోజు కాబట్టి సరస్వతీ దేవి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. . ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తి...వీటి స్వరూపమే సరస్వతీదేవి. అమ్మ అనుగ్రహం ఉంటే సద్బుద్ధిని పొందుతారు




# తంగలాన్‌కు అరుదైన అవకాశం

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



# మనం చేసే ర్యాగింగ్ ఇతరుల ప్రాణాలు హరిస్తుంది : సమంత

సమంత ఏమన్నారంటే "రోజులు మారాయి.. అన్నీ అప్‌డేట్ అవుతున్నాయి. మనం 2025లో ఉన్నాం. అయినా మనుషుల్లో మార్పు కనిపించడం లేదు. ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు సైలెంట్‌గా ఉంటున్నారు. ఇబ్బందుల్ని బయటకు చెప్పడం లేదు. తమలో తామే బాధ పడుతున్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నాను. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారి నుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కథానాయిక కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. దీనికి కారణమైన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న జరిగిన ఈ ఘటన కేరళలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితుల ను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది.

# రష్మిక డెడీకేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్



మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

# సాయిపల్లవికి విశ్రాంతి అవసరం

సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ "సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబు తో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ లి అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు" అని అన్నారు. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వం వహించిన చిత్రం 'తండేల్'. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జిగా సాయిపల్లవి కనిపించనున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.





# ఎల్లే కవర్‌పై మిల్కీ బ్యూటీ దుమారం

తమన్నా భాటియా వృత్తిగత జీవితం కంటే ఎక్కువగా లవ్ లైఫ్ గురించే అభిమానులు ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. నటుడు విజయ్ వర్మతో తమన్నా ప్రేమాయణం ఎక్కువగా వార్తల్లో నిలుస్తోంది. ఇటీవలే అతడికి మిల్కీ వైట్ బ్యూటీ బ్రేకప్ చెప్పేసిందన్న ముచ్చటా సాగుతుండగా, తమన్నా క్రిప్టిక్ పోస్ట్ వైరల్ అయింది. ఇదిలా ఉంటే తమన్నా ఇటీవల రవీనా టాండన్ కుమార్తె రాషా టాండన్ మొదటి మూవీ అజాద్ ప్రీమియర్ లో సందడి చేసింది. రాషా తనను 'ఆంటీ' అని పిలిచేసినా ఎక్కడా నొచ్చుకోకుండా నువ్వు అలా పిలవొచ్చు అని మద్దతు గా నిలిచింది. మరోవైపు తమన్నా ఫ్యాషన్ గేమ్ విషయంలో ఎక్కడా తగ్గడం లేదు. సోషల్ మీడియాల్లో వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తూ హీటెక్కిస్తోంది. తాజాగా తమన్నా షేర్ చేసిన బాస్ లేడీ లుక్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. తమన్నా టాప్ టు ఆటమ్ బ్లాక్ లుక్ లో అదిరిపోయిందన్న ప్రశంసలు కురుస్తున్నాయి. అల్ట్రా మోడ్రన్ డిజైనర్ డ్రెస్ లో తమన్నా ఎంతో అందంగా కనిపిస్తోంది. ఇన్నర్ సొగసును ఎలివేట్ చేసే యూనిక్ ఫ్రాక్.. ఇండోర్ షూట్ లో తమన్నా ఎక్స్ క్లూజివ్ గా కనిపిస్తోందో. ప్రఖ్యాత ఎల్లే ఇండియా ఫోటోషూట్ ఇది. ఎల్లే టీమ్ కి తమన్నా ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపింది. సాంప్రదాయేతర ఎక్స్ ప్రెషన్, క్రియేటివిటీని స్వీకరిస్తానని, జీవితాన్ని అలాగే చూడటానికి ఇష్టపడతానని తమన్నా అన్నారు. నన్ను పెర్ఫార్మర్ ఆఫ్ ది ఇయర్‌గా గుర్తించినందుకు.. నా అభిరుచులను – సినిమాల నుండి ఫ్యాషన్ వరకు ..నా మొట్టమొదటి ఆభరణాలను డిజైన్ చేయడం వంటి కొత్త సృజనాత్మక ప్రక్రియలను సెలబ్రేట్ చేసినందుకు ఏ%వశ్రీశ్రీవఆఅఁఋ% కి ధన్యవాదాలు.. అని రాసింది. ఇయర్ ఆఫ్ ది స్నేక్ స్ఫూర్తితో %–%డోల్స్ %ఉ% గబ్బానా దుస్తులను తమన్నా ఎంపిక చేసుకుంది. ఈ సంవత్సరం ప్రారంభమైన విధానాన్ని ప్రేమిస్తున్నాను. 2025లో ఎలాంటి విషయాలు ఉన్నాయో చూడాలి. అన్నిటినీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను.. తమన్నా ఈ ఫోటోషూట్ తో పాటు సుదీర్ఘ నోట్ ని షేర్ చేసింది.

# అభిమానాన్ని తెలియజేయడానికే

### మహిళా అభిమానులకు ముద్దులు... వివాదంపై స్పందించిన ప్రముఖ గాయకుడు!

### లైవ్ మ్యూజిక్ కన్సర్ట్ లో మహిళా అభిమానులకు సింగర్ ముద్దులు

### నెట్టింట వీడియో వైరల్.. గాయకుడి తీరుపై నెటిజన్ల ఆగ్రహం



ప్రముఖ గాయకుడు ఉదిత్ నారాయణ్ మహిళా అభిమానులతో అనుచితంగా ప్రవర్తించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ముంబయిలో జరిగిన ఓ కన్సర్ట్‌లో ఈ సీనియర్ సింగర్ తనతో సెల్ఫీలు దిగిన మహిళా అభిమానులకు ముద్దులు పెట్టారు. సెల్ఫీలు ఇస్తూ మహిళా ఫ్యాన్స్‌ను కిస్ చేయడం వీడియోలో ఉంది. ఈ కన్సర్ట్ తాలూకు వీడియో బయటకు రావడం, అది కాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఇబ్బందుల్లో పడ్డారు. మహిళా అభిమానులతో ఉదిత్ నారాయణ్ ప్రవర్తించిన తీరుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఈ వివాదంపై ఆయన ఓ ఆంగ్ల వెబ్‌సైట్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఫ్యాన్స్‌పై తనకున్న అభిమానాన్ని తెలియజేయడానికే తాను అలా చేశానన్నారు. తనకు వేరే ఉద్దేశం లేదని తెలిపారు. కొందరు కావాలనే దీనిని వివాదంగా చూస్తున్నారని ఉదిత్ నారాయణ్ చెప్పుకొచ్చారు. "అభిమానులకు నేనంటే చాలా ఇష్టం. కొంతమంది కరచాలనం చేయడానికి ప్రయత్నిస్తే, మరికొంత మంది కిస్ చేయడానికి ప్రయత్నిస్తుంటారు. అదంతా కేవలం ఆత్మీయతతో కూడుకున్న విషయం. సమాజంలో ఎంతో పేరు, మర్యాద కలిగిన వ్యక్తిని నేను. అభిమానులతో తప్పుగా ప్రవర్తించే ఉద్దేశం నాకు లేదు. వివాదాలకు దూరంగా ఉంటాను. కొంతమంది కావాలనే దీన్ని వివాదంగా చూస్తున్నారు" అని ఉదిత్ నారాయణ్ అన్నారు. కాగా, తెలుగులో కూడా పలు సూపర్ హిట్ సాంగ్స్ పాడారాయన. అయితే, కొన్నిరోజుల క్రితం ముంబయిలో ఉదిత్ లైవ్ కన్సర్ట్ నిర్వహించారు. ఇందులో తన ఒకప్పటి చాట్ బస్టర్స్ పాటలను ఆలపించారు. ఈ క్రమంలో 'మొహ్రా' మూవీలోని 'టిప్ టిప్ బర్సా పానీ' అనే పాటను పాడారు. ఆ సమయంలో ఆయనతో సెల్ఫీలు తీసుకోవడానికి మహిళా అభిమానులు వేదికకు దగ్గరకు వెళ్లారు. ఆయన వేదికపై పాట పాడుతూనే వారి దగ్గరికి వెళ్లి సెల్ఫీలు దిగారు. ఈ క్రమంలోనే ఉదిత్ నారాయణ్ ముగ్గురు మహిళా అభిమానుల బుగ్గలపై ముద్దు పెట్టారు. ఆయన అలా ఒక్కసారిగా ముద్దులు పెట్టడంతో ఫ్యాన్స్ కూడా షాక్ అయ్యారు. అంతటితో ఆగకుండా ఓ అభిమాని పెదవులపై కూడా ఆయన ముద్దు పెట్టారు. ఈ కన్సర్ట్ తాలూకు వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దాంతో ఆయన ఇబ్బందుల్లో పడ్డారు.